# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) : రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP


గురువారం 18, సెప్టెంబర్ 2025

www.prajajyothinews.com


## ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ....

# దేశాభివృద్ధికి పాటుపడాలి

**- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి): ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద

వివరాలు 14లో..

## మోడీ 75 సంవత్సరాల వయసులో 25 ఏళ్ల యువకుని వలె ఆలోచిస్తున్నారు



వృద్ధులకు వీల్ చైర్ లను అందజేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్,, బానుక నర్మద లో జరిగిన కార్యక్రమం లో పాల్గున్న ఎంపీ ఈటెల రాజేందర్, బానుక నర్మద, కార్పొరేటర్ కొంతం దీపికా, రామ్ కుమార్

వివరాలు 5లో..

## తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు



తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాగృతి కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన కల్వకుంట్ల కవితఆనాటి పోరాట యోధుడు ఎం. కె మొయినోద్దీన్ కు సత్కారం

వివరాలు 2లో..

# తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు

## తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాగృతి కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన కల్వకుంట్ల కవిత ఆనాటి పోరాట యోధుడు ఎం. కె మొయినోద్దీన్ కు సత్కారం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రాచరికపు నీడను అడ్డుపెట్టుకొని భూస్వాములు, దొరలు ఆనాడు చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటం చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 1942 లో సాయుధ రైతాంగ పోరాటం మొదలైంది అని అన్నారుఆనాటి పోరాట స్ఫూర్తిని ఇప్పటికీ రష్యాన్ యూనివర్సిటీల్లో పాఠాలుగా చెబుతున్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి రైతాంగ సాయుధ పోరాటం ఒక ఉదాహరణ. ఆనాటి నుంచి నేటి వరకు కూడా రాచరికపు పాలనను వ్యతిరేకిస్తామని తెలంగాణ ప్రజలు ప్రతి సందర్భంలో నిరూపిస్తూనే ఉన్నారు. బీజేపీ నాయకులు ఇది ముస్లిం రాజులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని చిత్రీకరిస్తున్నారు. అని అన్నారు అది హిందూ, ముస్లింల పోరాటం కానే కాదు. దొరలు, భూస్వాములు, రాచరిక పాలనకు వ్యతిరేక పోరాటం. కానీ దాన్ని మతతత్వ పోరాటమన్నట్లు ప్రచారం చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తోంది. సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినంగా రుద్దే ప్రయత్నం చేస్తోంది. 2023 ఎన్నికలకు ముందు తెలంగాణకు వచ్చి విమోచన దినోత్సవం అంటూ తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు.ఎందుకు తెలంగాణ లో బీజేపీ వాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. వేరే రాష్ట్రాల్లోకి కూడా వెళ్లి ఆ రాష్ట్ర చరిత్రను వక్రీకరిస్తున్నారా అని ఈ సందర్భంగా అన్నారు ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా కేంద్రం చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించటం లేదు. కేంద్ర ప్రభుత్వానికి తమ రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు చేయవద్దని సీఎం లేఖ రాయాలని సూచించారు 2023 లో కూడా తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో కేంద్రం ఓ కార్యక్రమాన్ని నిర్వహించే ప్రయత్నం చేసింది. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సీఎం లను ఆ కార్యక్రమానికి ఆహ్వానించారు. కానీ తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ కేసీఆర్ ఆ కార్యక్రమానికి వెళ్లలేదు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం చర్యలు ఉన్నాయంటూ విమర్శించారు. అదే సందర్భంలో భారతీయ సమైక్యత దినోత్సవం గా సెప్టెంబర్ 17 ను నిర్వహించారు. ఆనాటి సంఘటనను మోనార్కీ టు డెమక్రాసీ గా మాత్రమే చూశారు. తెలంగాణ చరిత్రను వక్రీకరించవద్దని నేను కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాను. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం పనిచేసే తెలంగాణ జాగృతి ఇలాంటి వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. తెలంగాణను భారత్ లో తామే విలీనం చేశామంటూ పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ సుద్దపూస మాటలు మాట్లాడారు. అని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ చేసిందేమీ లేదు. వాళ్లకు అంత సీన్ లేదు. భారత్ లో తన సంస్థానాన్ని సెప్టెంబర్ 17 న విలీనం చేస్తానని అప్పటి ముస్లిం రాజు ప్రకటించారు. అయినప్పటికీ ఆపరేషన్ పోలో పేరుతో భారత సైన్యాన్ని ఇక్కడకు రప్పించారు. ఆపరేషన్ పోలో కారణంగా ఎంతో మంది హిందూవులు, ముస్లింలు చనిపోయారు. అప్పుడు భారత సైన్యం వచ్చిన మార్గాలను దండు బాటలు అంటారు. ఇప్పటికీ ఆ దండు బాటలు ఉన్నాయి. కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు. వాళ్లు సెలబ్రేషన్స్ చేసుకోవటానికి కూడా ఏమీ లేదు. మీకు నిజంగా మోడీ మీద ప్రేమ లేకపోతే వెంటనే వాళు తెలంగాణలో చేస్తున్న కార్యక్రమాలను వ్యతిరేకించండి. అని అన్నారు ఆనాటి పోరాటంలో స్వయంగా పాల్గొన్న జనగాం ప్రాంతానికి చెందిన ఎం.కె మొయినోద్దీన్ ఇక్కడ ఉన్నారు. ఆస్తిని కూడా వదులుకొని దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. వారికి మా తాత రాఘవేంద్రరావు కూడా సహకారం అందించారు. ఇలాంటి పోరాట యోధున్ని గౌరవించుకోవటం నాతో పాటు జాగృతి సభ్యుల అదృష్టంగా భావిస్తున్నా. సెప్టెంబర్ 17 అంటే భారత్ లో విలీనమైన రోజుగానే భావిస్తాం. ఇక్కడి గంగా, జమున తెహాజీబ్ సంస్కృతిని సెలబ్రేట్ చేసుసునే రోజుగానే చూస్తాం. తెలంగాణ జాగృతిగా మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తాంఅబద్దపు హామీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నీ నిలదీస్తూనే ఉంటామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జాగృతి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

## - రూ.45 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ పై అదనపు అంతస్తు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**బాలానగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ పరిధిలోని పిట్టల బస్తీలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 45 లక్షల నిధులతో పిట్టల బస్తీ వాసుల కోరిక మేరకు బుధవారం స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగ్గా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పిట్టల బస్తీలో ఎస్టీ నిధుల కింద రూ. 90 లక్షల తో పిట్టల బస్తీ వారి కోసం స్మశాన వాటికను, రోడ్లను అదేవిధంగా కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు నిర్మించుట కొరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టమని అన్నారు. అనంతరం గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న యువత కొరకు జిమ్ ను కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి, జైపాల్, జయమ్మ, బబ్లు, గణేష్, సుధాకర్, కంచి బిక్షపతి, గంగరాజు, కుక్కల రాము, బాగయ్య, రామ గౌడ్, సురేందర్ తదితర్నులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

## - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పరిచిన తర్వాత ఎటువంటి విధ్వంసాలు జరిగాయి, అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో ప్రజలకు చెప్పే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, సభిహ గౌసుద్దీన్, శిరీష్ బాబురావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్, జనరల్ సెక్రటరీ షరీఫ్ పాల్గొన్నారు.



# స్మశాన వాటికకు మురుగునీటి సమస్య



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**రజక కులస్తుల స్మశాన వాటికలోకి మురుగునీరు చేరుతుందని, సమస్యను పరిష్కరించాలని రజక కులస్తులు బుధవారం మేడ్చల్ తహసిల్దార్ భూపాల్, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. రజక కులస్తుల స్మశాన వాటిక మేడ్చల్ పట్టణంలోని 7వ వార్డు గౌడవెల్లి మార్గంలో ఉందని, చుట్టుపక్కల బస్తీల నుండి మురుగునీరు స్మశానం లోకి చేరడంతో ఎవరైనా కులస్తులు చనిపోతే వారి దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇబ్బందికరంగా ఉందని వినతి పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని మేడ్చల్ రజక సంఘం కులస్తులు కోరారు. సుదర్శన్, రవి, రాజశేఖర్, మణికంఠ, భాస్కర్, వినయ్ కుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

# మల్లికార్జున శర్మను ఘనంగా సన్మానించిన మారం వెంకట్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా 1984 నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు నిరాడంబరంగా పోరాటం చేసిన ఉద్యమకారులు శ్రీ తుల్జా భవాని అమ్మవారి దేవాలయ మాజీ చైర్మన్ మల్లికార్జున శర్మ అని మారం వెంకట్ అన్నారు. తెలంగాణ విమోచన సందర్భంగా మల్లికార్జున శర్మ ని బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు మారం వెంకట్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1984 నుండి తెలంగాణ రాష్ట్రం వచ్చే వరకు ముందుండి కొట్లాడిన వ్యక్తి మల్లికార్జున శర్మ అని ఆయన అన్నారు. ఆయన తుల్జా భవాని అమ్మవారి దేవాలయములో కూడా పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమారం వెంకట్,శాంత భూషణ్ రెడ్డి, దుర్గాప్రసాద్, వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర విమోచక దినోత్సవ వేడుకలు

## అంగరంగ వైభవంగా జరుపుకున్న జనసేన నాయకులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ జనసేన ఇన్చార్జ్ నేమూరీ శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వీర మహిళా నాయకురాలు కావ్య మండపాక జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకొని జన శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని జనసేన తరుపున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గం ఇంచార్జ్ లు, గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కూకట్ పల్లి బీజేపీ ఆఫీస్ రోడ్ లో నివాసం ఉంటున్న దొడ్డపునేని రాజేష్ (35) కల్ట్ ఫిట్ లో మేనేజర్ గా పని చేస్తున్నారు. మంగళవారం రాత్రి ఇంట్లో అందరూ కలిసి భోజనాలు చేసెటప్పుడు ఆర్థిక ఇబ్బందుల గురించి బాధ పడుతూ గదిలోకి వెళ్లి పడుకుంటానని తలుపు వేసుకున్నాడు. బుధవారం ఉదయం తన భర్తకు డ్యూటీ లేనందున బయటకు వెళ్లొద్దామని అడుగుదామని తలుపు తెరవగా ఎంతకు తలుపు తెరకపోవడంతో తన తమ్ముడు గోపి రామకృష్ణను లేపి మీ బావ డోర్ తీయడం లేదు చూడు అని చెప్పగా ఇద్దరం కలిసి గట్టిగా తలుపు తెరవడంతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకుని కనిపించాడు. చుట్టూ పక్కల వారి సహాయంతో దగ్గర లో ఉన్న అనన్య ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భార్య అనూష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రంథాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగు నురి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కేంద్ర బలగాలతో ఆపరేషన్ పోలో నిర్వహించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మునిసిపల్ మాజీ చైర్పర్సన్ మర్రి దీపికా నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, పాఠకులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని శ్రీ గాయత్రీ విశ్వకర్మ శివాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవానుని యజ్ఞమహోత్సవములో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ పనులను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించి పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, గౌరవ అధ్యక్షులు రాజేశ్వర చారి, ఫౌండ్రర్స్ రాజేష్ చారీ, బీష్మ చారీ, ఉపాధ్యక్షులు నరసింహ చారీ,ఆశా కుమారి, శ్రీకాంత్ చారీ,నాగాబ్రమ్మం, సలహాదారులు నాగేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి రాములు చారీ, సత్యనారాయణ, భరత్ కుమార్ చారీ, సాయికృష్ణ, కోటయ్య, కళ్యాణి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నిజాంను రజాకార్లను తరిమి కొట్టిన వీరులకు వందనం పదాభి వందనం:

### -కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్‌పేట్ డివిజన్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని,హఫీజ్‌పేట్ డివిజన్, హఫీజ్ పేట్ గ్రామం చౌరస్తాలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , మరియుహుడా కాలనీ లో బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,హైదరాబాద్ నిజాంను , రజాకార్లను తరిమి కొట్టే అంతవరకు వీరోచిత పోరాటం చేసిన వీరులను స్మరించుకుంటూవిమోచన దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించక పోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే , బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎంఐఎం నాయకులకు వత్తాసు పలకడం, మైనారిటీ నాయకులకు భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదు,రాష్ట్రంలో రానున్న బీజేపీ ప్రభుత్వంలో తప్పక అధికారికంగా నిర్వహిస్తుంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ సేవా పక్షం కన్వీనర్,బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి




అజిత్ సేనాపతి,బిజెపి సీనియర్ నాయకులు రమణయ్య ,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో,ప్రధాన కార్యదర్శ రాజు,బీజేపీ నాయకులు సురేష్,శ్రీనివాస్, నర్సింహ యాదవ్, రాజు యాదవ్,మహేష్ గౌడ్,మల్లేష్,రామచంద్ర యాదవ్,రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర విమోచన సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

### - బిజెపి నాయకులు గుండు గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** సేవా పక్షంలో భాగంగా బుధవారం మియాపూర్ డివిజన్ లో ఈరోజు తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా డివిజన్ లో ఆర్.బి.ఆర్ అపార్ట్మెంట్ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం అలాగే భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన కార్యక్రమా న్ని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అదేవిధంగా విమోచన దినాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ నుండి సికింద్రాబాద్ ఫేరేడ్ గ్రౌండ్ కు భారీగా జనాలను తీసుకెళ్లడం జరిగింది, బస్ కన్వీనర్ గుండె గణేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో సేవా పక్షం కన్వీనర్ మియాపూర్ డివిజన్ నల్లూరి పట్టాభిరామ్ కో కన్వీనర్ లు చందు మన్యం ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా రాజ్య మల్ల నాగేశ్వర్ గౌడ్ రాఘువేంద్రరావు గారు జిల్లా సెక్రెటరీ మాణిక్యరావు సీనియర్ నాయకుడు విజేందర్ సింగ్,పి నాగులు రత్నకుమార్,ప్రభాకర్,రవీందర్ నాయక్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు జె శ్రీనివాస్ కె ప్రసాద్ బిజేవైఎం ఎస్ టి ఎస్ సి మహిల ఓబిసి మోర్చాలకు సంబంధించిన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలుమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

**కీసర, సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి :** సృష్టికర్త బ్రహ్మకు సమమైన స్థానం పొందిన దేవశిల్పి విశ్వకర్మ. ఈయన వాస్తు శాస్త్రానికి,శిల్పకళకు అధిపతి. భారతీయ సంస్కృతిలో కళలు, చేతివృత్తులు, నిర్మాణాలకు ఈయన ఆది గురువు. కళాకారులు ,ఇంజనీర్లు, కార్మికులు,శిల్పకారుల ఆరాధ్య దైవం,దేవశిల్పి అయిన భగవాన్ విశ్వకర్మను పూజించే పండుగను'విశ్వకర్మ పూజ'అంటారు. ఈ పండుగ రోజున ప్రజలు తమ పనిముట్లు, యంత్రాలు, వాహనాలకు పూజలు చేసి, తమ వృత్తిలో మరింత పురోగతి, విజయం సాధించాలని కోరుకుంటారు. బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జీఆర్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో అధ్యక్షులు ఉప్పలోజు రాఘవేంద్ర చారి,ప్రధాన కార్యదర్శి సింగోజు చంద్రచారి,కోశాధికారి గుడ్డోజు కనక చారి, విశ్వకర్మ పురోహితులు శరత్ చారి,భరత్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 5 యజ్ఞ హోమ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యజ్ఞోత్సవానికి విచ్చేసిన భక్తులకు పలువురు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు. అనంతరం జాతీయ గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**అబ్దుల్లా పూర్మెట్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినాయక నగర్ కమ్యూనిటీ హాల్లో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం హయత్ నగర్ స్వర్ణకార యజ్ఞ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరు రాఘవాచారి విచ్చేసి యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు దేవతలందరికీ అధిపతి అన్నారు. విశ్వకర్మ భగవానుడి సహకారంతో దేవతల సైతం భవనాలు నిర్మించుకున్నారన్నారు. విశ్వకర్మ భగవానుడు కోసం ఒక మంచి కార్యక్రమాన్ని తలపెట్టడం గొప్ప విషయమని స్వర్ణకార సంఘం నాయకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మండలం, తుర్కయంజాల్, అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన స్వర్ణకార కుటుంబ సభ్యులు విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తిశ్రద్ధలతో యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ కమిటీ అధ్యక్షుడు కందుకూరి ఉదయ్ చారి, ప్రధాన కార్యదర్శి కొండోజు ప్రవీణ్ చారి, గుంటోజు సంతోష్ చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండోజు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు రాగి పని సతీష్ చారి, కమ్మదనం సంతోష్, కౌశిక్, స్వర్ణ కార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహన తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తికి జైలు



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ హెచ్చరించారు. తాజాగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఓ వ్యక్తికి బుధవారం అత్వెల్లి ఏడవ మెట్రోపాలిటన్ న్యాయమూర్తి రెండు రోజులపాటు జైలు శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారు. మరో ఇద్దరికి 24 గంటల పాటు రహదారులపై ట్రాఫిక్ డ్యూటీని చేయాలని జడ్జి పనిష్మెంట్ ఇచ్చారు. బాధ్యత లేకుం డా మద్యం సేవించి రోడ్డెక్కితే సహించేది లేదని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ వాహనదారులను హెచ్చరించారు. మద్యం తాగి వాహనం గడపాలనుకుంటే ఒకసారి కుటుంబ సభ్యు, భార్య,పిల్లలను గుర్తు చేసుకోవాలని అన్నారు. వాహనంతో రోడ్డెక్కేముందు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

# స్వచ్ఛతా హీ సేవా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని నాగారం పురపాలక సంఘంలో ప్రత్యేక కార్యక్రమాలు

**కీసర/సెప్టెంబర్/17: (ప్రజాజ్యోతి)**దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురస్కరించుకొని, నాగారం పురపాలక సంఘంలో శుభ్రత, ప్రజాపాలనపై వివిధ ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు పురపాలక సంఘం కమిషనర్ %ూ%. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు కమిషనర్ జెండా ఆవిష్కరణ చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞను పురపాలక సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు యువతతో కలిసి పఠించారు. తదనంతరం పట్టణంలోని ప్రధాన వీధులలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ బి. శ్రవణ్ కుమార్ సహ మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "పరిశుభ్రత మన బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిలో కూడా ఒక ముఖ్య భాగం. ప్రతి పౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉంటేనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు




# ఇన్ఫినిటీ ప్రొడక్షన్స్ గర్భం ఫస్ట్ లుక్ గ్రాండ్ లాంచ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**ఇన్ఫినిటీ ప్రొడక్షన్స్ లో ప్రొడక్షన్ నెంబర్. 1 తొలి ప్రయత్నంగా వస్తున్న ఇండిపెండెంట్ ఫిలిం "గర్భం" ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తెలంగాణ జాగృతి నాయకులు వరికుప్పల గంగాధర్ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "గర్భం సినిమా ఒక ఆడపిల్ల తన తల్లికి ప్రేమకి మధ్య నలిగే లోతైన భావోద్వేగాలు, కొత్త దృక్పథంతో తెరకెక్కుతున్న ప్రాజెక్ట్ లా అనిపిస్తోంది. కొత్త తరహా కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ టీంకి నా అభినందనలు అన్నారు. ఈ చిత్రంలో విజయ్ మంచికంటి, డా. లాక్ష్య నాయుడు అవన్విక శ్రీలియా హీరో హీరోయిన్లు గా నటించగా, కథ దర్శకత్వం: శివ నాగరాజ్, నిర్మాత: ప్రశాంత్ ఎస్. డీఓపీ: మాధుకిరణ్ ఎన్, సంగీతం: జాన్ భూషణ్, లిరిక్స్ మరియు కో–డైరెక్టర్: శ్రీనాథ్ మహేంద్ర, సింగర్స్ డాక్టర్ లాక్ష్య నాయుడు అవన్విక వినయ్, ఎడిటింగ్ డీఐ: కేశవ నల్లబోతుల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కార్తీక్ కొణంకి. టైటిల్స్ పోస్టర్స్ శివ కుమార్ ఎం. ప్రేమ, భావోద్వేగాలు, అనుకోని మలుపులు కలగలిసిన ఈ కథ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. గర్భం తెలుగు, కన్నడ, తమిళ మరియు హిందీ భాషల్లో విడుదలకు సిద్ధం అవుతోంది అని ఈ సందర్భంగా యూనిట్ వారు తెలియజేశారు

# కూకట్ పల్లి లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు


### -తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తున్నారు
### - కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి అసెంబ్లీ భాజపా కార్యాలయం వద్ద కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు ఎన్. సూర్యప్రకాష్ జాతీయ జెండాను ఎగురవేసి అందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగేదనీ, నాటి కేంద్ర హోంశాఖ మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణాకు విముక్తి కలిగిందన్నారు. విమోచన దినోత్సవాన్ని పలు రకాల పేర్లతో నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు చరిత్రను వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని తెలంగాణ సమాజం క్షమించదని ఈ సందర్భంగా కాంతారావు వ్యాఖ్యానించారు. ఇక వాజపేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన విగ్రహ ఆవిష్కరణకు హైదరాబాద్ కు విచ్చేసిన భాజపా జాతీయ నాయకత్వానికి ఘనస్వాగతం తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సూర్యారావు, రాజేశ్వరరావు, దేశబత్తుల సుధరవి, బిజెపి నాయకులు మల్లేష్, వినోద్, పవన్, రమేష్, సూరిబాబు, సీతారాం, శేఖర్, గోపి, సూరిబాబు, శేఖర్, శీను, ప్రేమ్ చారీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సీతారామ చంద్రస్వామి తిరు కళ్యాణమహోత్సవం

### స్వామివారి కల్యాణంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణమహోత్సవం సందర్భంగా టిఫిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య బండి రమేష్ ను శాలువాతో సత్కరించారు. స్వామివారి కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్, ఏ ఎం సి చైర్మన్ పుష్పరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, తూము సంతోష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, గాదె శివ చౌదరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో బుధవారం విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవా నుని యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. యజ్ఞ మహోత్సవం సందర్భంగా ఉదయం ధ్వజారోహణ, జ్యోతి ప్రజ్వలన, శ్రీమహా గణపతి పూజ, విశ్వకర్మ భగవానుని యజ్ఞం, ఊరేగింపు, మహానైవేద్యం, ప్రపాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని ఒక గ్రాము బంగారంతో కూడిన 5కిలోల లడ్డు వేలంను నిర్వహించగా కన్నోజు భారత్ చారి 37 వేల నూట పదహారు రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారిలు మాట్లాడుతూ.... యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని సంఘ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ యజ్ఞ మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర, సంఘ ఉపాధ్యక్షుడు కటకం చక్రపాణి, కోశాధికారి బోనాల శ్రీనివాస్, సంఘ పెద్దలైన హైకోర్టు న్యాయవాది పలాసగిరి క్రిష్ణ, వ్యాపారవేత్త బుధారం సుధాకర్ చారి, అడ్వకేట్ రాగి విక్రమ్, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు, సంఘం సభ్యులు పెద్దఎత్తున ఈ మహోత్సవంలో పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** శ్రీవిశ్వకర్మ భగవానుని జయంతి ఉత్సవాలు బుధవారం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ దగ్గరలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు, మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ పండితులు ఆయనచే భగవాన్ విశ్వకర్మకు కాశీ విశ్వనాధునికి పూజలు నిర్వహింపజేశారు. భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి నగరవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ సామాజిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు పాండురంగ చారి, శ్యాంసుందర్, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫణీంద్ర, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, శివ చౌదరి, వీరబాబు తదితరులు పాల్గొన్నారున్నారు.

# దసరా నవరాత్రుల సందర్భంగా స్పాట్ గిఫ్ట్స్ స్వాగతం పలుకుతున్న ఆర్ఎస్ బ్రదర్స్

R.S. Brothers™
ANDHRA PRADESH | TELANGANA

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** రిటైల్ షాపింగ్లో ప్రత్యేక బ్రాండ్ సృష్టించుకున్న ఆర్.ఎస్. బ్రదర్స్ వారు 'దసరా బ్లాక్బస్టర్ స్పాట్ గిఫ్ట్స్' పేరుతో కొనుగోలుదారులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్నారు. రూ. 2,000 విలువ చేసే ప్రతీ కొనుగోలుపై విశేషమైన కానుకలను అందిస్తున్నారు. కొద్దిరోజులకు మాత్రమే పరిమితమైన ఈ మహత్తర అవకాశంలో భాగంగా రూ. 4495 ఖరీదైన స్వర్ణ పట్టుచీరను కొన్నవారికి కేవలం రూ. 45 లకే మరో చీరను కానుకగా అందజేస్తున్నారు. అదేవిధంగా రూ. 4995 ఖరీదు చేసే పట్టు చీరను కొన్నవారికి మిక్సీగ్రైండర్ను కానుకగా ఇస్తున్నారు. ఇదే కోవలో లేడీస్ వెస్ట్రన్వేర్, మెన్స్వేర్, కిడ్స్వేర్పై అనేక రకాల ఆకర్షణీయమైన కానుకలు కొనుగోలుదారులకు తక్షణ కానుకలుగా అప్పటికప్పుడు అక్కడికక్కడ ఆర్.ఎస్. బ్రదర్స్ వారి షోరూమ్స్లో లభిస్తున్నాయి. ఆకర్షణీయమైన డిజైన్లు సరికొత్త వెరైటీలతో పండుగ కలెక్షన్, సరసమైన ధరలతో అద్భుతమైన ఆఫర్స్, స్పాట్ గిఫ్టులు దసరా వేడుకల కోసం పెద్ద ఎత్తున షాపింగ్ చేస్తున్న వారిని ఈ కానుకలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో వెడ్డింగ్ దసరా సెలబ్రేషన్స్

SOUTH INDIA
shopping mall

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** పెళ్ళిళ్ళ సీజన్ విజయ దశమి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు తమ షోరూమ్స్ కొనుగోలుదారుల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు. వాటిలో సూపర్ ధమాకా ఆఫర్స్ %ఠ% స్పాట్ గిఫ్ట్స్ లో భాగంగా రూ. 2,000 విలువ చేసే ప్రతీ కొనుగోలుపై ఆకర్షణీయమైన అక్కడికక్కడ, అప్పటికప్పుడు అనేక రకాల కానుకలను అందజేస్తున్నారు. అదేవిధంగా రూ. 4,335 విలువ చేసే కామాక్షి పట్టుచీరతో పాటు రూ. 45 లకే మరో చీర, రూ. 4995 విలువ చేసే పట్టుచీరతో పాటు మిక్సీ గ్రైండర్ కానుకగా ఇస్తున్నారు. వీటితో పాటు మెన్స్వేర్, కిడ్స్వేర్, లీడింగ్ బ్రాండ్లపై స్పెషల్ కాంబో ఆఫర్లు ఈ దసరా వేడుకల సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్ లో కొనులుగోదారుల కోసం వైవిధ్యభరితమైన కానుకల రూపంలో లభించడం విశేషం. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా నిర్వాహకులు ఒక పత్రికా ప్రకటన మూలంగా తెలియజేస్తున్నారు

# అబ్దుల్లాపూర్ మెట్టులో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడు యజ్ఞం మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యావత్ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సోదరులందరికీ, విరాట్ విశ్వకర్మ భక్తులకు ఈ పవిత్ర యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. విశ్వకర్మ జాతిలో జన్మించాలంటే ఎన్నో జన్మల పుణ్యం చేసుకొని ఉండాలన్నారు. విశ్వకర్మ లేనిది విశ్వంబు లేదురా అంటూ ఏనాడో వేమన తన రచనలలో పొందుపరిచారు అన్నాడు. అనంతరం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొనందుకు వచ్చిన భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడంతో యజ్ఞం మహోత్సవ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని



తలపించింది. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి, రాజమౌళి చారి, చంద్రయ్య చారి, ఆనంద చారి, పద్మాచారి, రాజేంద్ర చారి, మదనాచారి, సత్యనారాయణ చారి, కృష్ణ చారి, రామాచారి, బ్రహ్మచారి, బాలకృష్ణ చారి, వెంకటాచారి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ 75 సంవత్సరాల వయసులో 25 ఏళ్ల యువకుని వలె ఆలోచిస్తున్నారు

## వృద్దులకు వీల్ చైర్ లను అందజేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్,, బానుక నర్మద.. లో జరిగిన కార్యక్రమం లో పాల్గున్న ఎంపీ ఈటెల రాజేందర్, బానుక నర్మద, కార్పొరేటర్ కొంతం దీపికా, రామ్ కుమార్..



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ .సెప్టెంబర్ .17.(ప్రజా జ్యోతి ).** మోడీ ప్రధానమంత్రిగా 12వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 75 సంవత్సరాల వయసులో కూడా 25 ఏళ్ల యువకుని వలె ఆలోచన తో నిరంతరం పని చేస్తున్నారని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం ను పురస్కరించుకుని సికింద్రాబాద్ బోయినపల్లి మనోవికాస్ నగర్ లో గల (జాతీయ మేధో వికలాంగుల సాధికారత సంస్థ)లో బుధవారం వేడుకలు సంస్థ డైరెక్టర్ రామ్




కుమార్ అద్వర్యం లో బుధవారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ , ముఖ్య అతిధిగా పాల్గుణగా గౌరవ అతిధిగా కంటోన్మెంట్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద హాజరైనారు ఈటెల రాజేందర్ జ్యోతి ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ క్రమం లో పలువురు వృద్ధులకు, దివ్యగులకు వీల్ చైర్ లను పంపిణీచేశారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలి. ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి రీసెర్చ్ లు పెరగాలి అని అన్నారు ఈ కుటుంబాలు చాలా బాధల్లో ఉంటారు. వారికి తాను ఎల్లవేళలా అండగా ఉంటాను. వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా కృషి చేస్తాను అని తెలిపారు . ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనబడాలి. మెంటల్లి డిజేబుల్డ్ కాకుండా చూసుకోవాలి అని ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిస్కరించవచ్చుఅని తెలిపారు దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్రం ప్రభుత్వం, నరేంద్ర మోడీ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు అని వెల్లడించారు , నరేంద్ర మోడీ ఒక్కరోజు కూడా పడుకోకుండా 365 రోజులు దేశం కోసం పనిచేస్తున్నారని అన్నారు మోడీ హయాంలో జన్ ధన్ అకౌంట్స్ ఓపెన్ చేశారు. దీంతో ప్రజలు ఎంతో అభివృద్ధి చేదటమే కాకండా టెక్నాలజీ ని వాడ్తున్నారన్నారు దానికి నిదర్శనము రోడ్ల పైన భిక్షాటన చేసేవాళు ళ్కూడా ఫోన్ పే గూగుల్ పే స్కానర్ లు వాడుతున్నారని గుర్తు చేసారు . రాబోయే రోజులలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు కార్యక్రమం లో పలువురు అధికారులు , బీజేపీ నాయకులూ , సంస్థ ఉపాధ్యాయులు , సిబంది , విద్యార్థుల తల్లిదండ్రు , తదితరులు పాల్గున్నారు

# ఈసారి రాహుల్ గాంధీ ని ప్రధాని అవడం ఖాయం

## - యూత్ కాంగ్రెస్ మహేశ్వరం అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్

**మహేశ్వరం, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి)** ఈసారి రాహుల్ గాంధీ ని ప్రధాని అవడం ఖాయం అని యూత్ కాంగ్రెస్ మహేశ్వరం అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ అన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో టీ స్టాల్, కూరగాయల షాప్, బట్టల ఇస్త్రీ షాప్, కొబ్బరి బొండాల షాప్, చెప్పుల షాప్ దగ్గర కేంద్ర నిరుద్యోగుల ఉద్యోగాల మేరకు ఒక సామాన్య టీ అమ్ముకునే వ్యక్తి మన దేశాన్ని శాశ్నించే ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ కి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు అయ్యా మోధీ మీరు ప్రధాన మంత్రి అయ్ ఇన్ని సంవత్సరాలు అవుతున్న ఎక్కడ ఏ రాష్టానికి కేంద్ర ఉద్యోగలను ఇవ్వలేదు మరి మీరు టీ షాప్ నుండి ప్రధాన మంత్రి అవ్వొచ్చు కానీ మన దేశంలో మన తెలంగాణ రాష్టంలో అర్హతవున్నా విధార్థులకు మాత్రం గవర్నమెంట్ ఉద్యోగాలు చేయకూడదా....? ఇదేనా మీ బీజేపీ పార్టీ ఉద్దేషం, ఒక్కటి గుర్తుపెట్టుకోండి మోదీ ప్రజలు అన్ని చూస్తున్నారు. మీరు చేసిన ఓటు చోరీ గురించి ఇప్పుడు ఇప్పుడే ప్రజలందరికీ అర్ధం అవుతుంది. ఇక వొచ్చే ఎన్నికలలో మీ ఆటలు సాగవు ఈసారి రాహుల్ గాంధీ ని ప్రధాని అవ్వడం మీరే చూస్తారు. మీరు మళ్ళీ మీ జన్మదినాన్ని మాజీ ప్రధాని అని చేసుకుంటారు గుర్తుపెట్టుకోండి, ఇది మన భారత ప్రజల మాట అని గుర్తుపెట్టుకోండి మోదీ ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంకంగారి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం జెనరల్ సెక్రటరీ సామ వరుణ్ రెడ్డి, బాలాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్ నర్సింగ్, రజిని కాంత్ యాదవ్, బంగారి మురళి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**- వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ**





**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హిమబిందు చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు జెండా ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత జెండా ఆవిష్కరించారు. వివేకానంద జూనియర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిపి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎందరో మహనీయుల ఫలితమే రాష్ట్రానికి స్వేచ్ఛ వచ్చిందన్నారు. రాష్ట్రం కోసం పోరాటం చేసిన మహనీయుల సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజాపాలన ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివాస్ ను నిర్వహించిన మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇగోపి

**సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన మోడల్ స్కూల్ విద్యార్థులు**



**మహేశ్వరం, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి)** 15 సెప్టెంబర్ నాడు తెలంగాణ మోడల్ స్కూల్ లో హిందీ దివాస్ ఘనగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గత సంవత్సరం హిందీ టాపర్ కి పురస్కారం ఇవ్వడం జరిగింది , ఈ కార్యక్రమం లో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇగోపి గారు మాట్లాడారు,హిందీ భాషా గోపతనం గురించి పిల్లలను వివరించారు ,తరువాత టీచర్స్ కి సన్మానం చేయట్టం జరిగింది. పిల్లలు సంస్కృతి కా కార్యక్రమం లు, నృత్య పాటలు ప్రసంగం చేయడం జరిగింది. విద్యార్థులందరికి కార్యక్రమంలో పాల్గొన్న అందరు సర్టిఫికేట్ ఇవ్వడం జర్గింది. తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇ గోపి ఈ కార్యక్రమం నిర్వహించిన హిందీ సర్ షేక్ అమెర్, సయ్యద్ అజ్గర్ ను అభినందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరి ని అలరించాయి

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించిన బీజేపీ పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి)** బడంగ్పేట్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %-% భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం అత్యంత ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొనడం జరిగింది.కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ జై భారత్" నినాదాలతో వేదిక మార్మోగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం అనేది తెలంగాణ ప్రజల త్యాగం, పోరాటం, ధైర్యానికి చిరస్మరణీయ దినం, నిజాం పాలనను ముగించి స్వేచ్ఛ సాధించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన రోజు అన్నారు.ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి నిలబడాలని ప్రభావవంతంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్ అనిత, ప్రభాకర్,గౌర రమాదేవి, శ్రీనివాస్ పోరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, నవార్ శ్రీనివాస్ రెడ్డి,కొంతం సంపత్ రెడ్డి,కళ్లెం లక్ష్మారెడ్డి, రావుల మల్లేష్, రాష్ట్ర నాయకులు దాల సందీప్, జిల్లా నాయకులు కుంటి భాస్కర్,అగ్రిసెట్టి సైదులు, కొంత మురళీధర్ రెడ్డి, జగదీశ్వర్, రాజు లోకం నర్మదా, పద్మ లోకం శ్రీనివాస్



గౌడ్, మంగపతి నాయక్, సామ సుధాకర్ రెడ్డి, శీను నాయక్, బంగారు రాహుల్, క్యారగారి అరవింద్, కందికంటి కిరణ్ గౌడ్, రమేష్ నాయక్, నవారు బంగారు సురేష్, రోహిత్ రెడ్డి, బిట్టు చైతన్య, అభిలాష్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్పొరేషన్ ప్రతినిధులు, శక్తి కేంద్రం బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలుపుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుండ్లపోచంపల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్**



**మేడ్చల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్చవ సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందీతో పట్టణంలో బహిరంగంగా చెత్తను కాల్చడంపై పట్టణవాసులకు అవగాహన కోసం నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు చెత్తను మున్సిపల్ నుండి వచ్చే వాహనాలలో వేయాలని, ఎవరైనా చెత్తను కాల్చిన, బహిరంగ ప్రదేశాలలో వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, మాజీ వైస్ ఛైర్మెన్ ప్రభాకర్, మాజీ కౌన్సిలర్లు భేరి బాలరాజు, అంరం జైపాల్ రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, అమరం హేమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, భేరి ఈశ్వర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్**

**- పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి**

**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ సూచించారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలో కుమ్మెర చేవెళ్ల గ్రామాలలో రైతుల పంట నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి శంకర్ లాల్ పరిశీలించారు. పంట పొలాలను సందర్శించి చీడ పీడలకు సంబంధించిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పొలంలో పంట వేసిన ప్రతి రైతు విధిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల కొనుగోలు పంట నష్టపరిహారం రైతు భరోసా వంటి పథకాల లబ్ది ఉంటుందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి సర్వే నెంబర్ వారిగా పంట నమోదు



చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బాల కోటేశ్వరరావు, మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 24వ ఇంధన సామర్థ్య సమ్మిట్-2025

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** భారత పరిశ్రమల సమాఖ్య గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ–జీబీసీ) భారత దేశంలోనే అతిపెద్ద ఇంధన సామర్థ్యంపై సదస్సు అయిన 24వ ఇంధన సామర్థ్య సమ్మిట్‌ను ఈనెల 16 నుంచి 18 వరకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో నిర్వహిస్తోంది. ఇంధన సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు పరివర్తనను వేగవంతం చేయడం అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సమ్మిట్‌లో ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ చైర్మన్, డాన్ఫాస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు రవిచంద్రన్ పురుషోత్తమన్, యూఎన్ఐడిఓ ఉప ప్రాంతీయ కార్యాలయం డైరెక్టర్ క్రిస్టియానో పాసిని, 2,500 మందికి పైగా ప్రతినిధులు, 100 మందికి పైగా ప్రముఖ వక్తలు, ప్రభుత్వం, పరిశ్రమ, అంతర్జాతీయ సంస్థలు, విద్యాసంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 100 మందికి పైగా ప్రదర్శనకారులు పాల్గొన్నారు.



## సీఎస్ఎస్‌హెచ్, ఎస్డీఎఫ్‌సీ హెల్త్‌తో అవగాహన ఒప్పందం

**-క్రీడా విజ్ఞానశాస్త్రంలో నూతన ప్రమాణాలకు కట్టుబడి ఉన్నాం**

**-సీఎస్ఎస్‌హెచ్ కో-ఫౌండర్, పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** క్రీడా రంగంలో అద్భుతమైన, వినూత్న సంస్కృతిని ప్రవేశపెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్–ఎస్‌హెచ్) కో–ఫౌండర్, పద్మ భూషణ్ పుల్లెల గోపీచంద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోపి చంద్ మాట్లాడుతూ ఇందులో భాగంగనే తమ క్లబ్ అధికారిక స్పోర్ట్స్ సైన్స్ భాగస్వామిగా శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సీ(ఎస్‌డీఎఫ్‌సీ) చీఫ్ ఫుట్‌బాల్ ఆఫీసర్ ఫాబియో ఫెరీరాతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం భారతీయ ఫుట్‌బాల్ చరిత్రలో క్రీడాకారుల సంక్షేమం, వారి పనితీరును మెరుగు పరచడం, క్రీడా విజ్ఞానశాస్త్రాన్ని ఉపయోగించే అంశంలో నూతన ప్రమాణాలను నెలకొల్పుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఎస్‌హెచ్ కో–ఫౌండర్, సీఈవో నరేష్ కుమార్ పగిడిమర్రి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు 'జాబిలమ్మ జాణ' ఎంపిక

### -'జాబిలమ్మ జాణ' గీత రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** కిన్ని మ్యూజిక్ స్టూడియోస్ ఆధ్వర్యంలో రూపొందించిన 'జాబిలమ్మ జాణ' వీడియో పాట పుణెలోని జాతీయ చలనచిత్ర అభివృద్ధి మండలి(ఎన్.ఎఫ్.డీ.సీ) ఆధ్వర్యంలో జరగనున్న ముంబా అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎంపికైందని గీత రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు బుధవారం బషీర్ బాగ్ లో మీడియాకు తెలిపారు. ఈ నెల 25న పుణెలోని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆడిటోరియంలో ఈ గీతాన్ని ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ వీడియోలో వంశీకృష్ణ, యమునా తారక్ నటించగా, చక్రి సిద్ధు నృత్యరీతులు సమకూర్చారని పేర్కొన్నారు. తనీష్ ముత్తింటి దర్శకత్వంలో నీరజ్ పిల్లి ఛాయా గ్రహణం, ఎడిటింగ్ చేసారన్నారు. తాము రచించిన పాట అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎంపిక కావడం యూనిట్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు టెక్నీషియన్స్, నటీనటులను అభినందించారు.

## తుక్కుగూడ మున్సిపల్ లో జాతీయ జెండా ను ఆవిష్కరణ చేసిన మున్సిపల్ ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్



**మహేశ్వరం, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్ జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు. తుక్కుగూడ పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవము పురస్కరించుకొని పురపాలక సంఘం కార్యాలయంలో ఉదయం 9.00 లకు ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ జాతీయ పతాకావిష్కరణ తదుపరి స్వచ్ఛత హి సేవ 2025 ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి మేనేజర్ సౌమిక్ కుమార్, టిపిఓ వెంకట్ రఘునాథ్, సీనియర్ అసిస్టెంట్ మల్లేష్ ,వార్డు అధికారులు ,బిల్ కలెక్టర్స్, మరియు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవానికి కంచి మహేందర్ ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్ కి బయలుదేరిన బీజేపి శ్రేణులు



**బాలానగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జింఖాన పరేడ్ గ్రౌండ్ లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ డివిజన్ నుండి బీజేపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో భారీగా శ్రేణులు తీరని వెళ్ళారు. ఈ నేపథ్యంలో మంచి మహేందర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిన రోజని కానీ సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవమని జరుపుకోవడం సిగ్గుచేటు అని తెలిపారు. ఎం ఐ ఎం వారి మెప్పుకోసమే ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం లేదని విమర్శించారు. నైజాం పాలకుల నుండి విముక్తి కలిగిన ఈ రోజుని తెలంగాణ ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, డాక్టర్ కిరణ్, యాదగిరి శివరంజని బీజేపీ నాయకులు కార్యకర్తలు తీరని వెళ్ళారు.

# పర్యావరణ పరిరక్షణలో యువత కీలకపాత్ర వహించాలి

**-ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే.పురుషోత్తం రెడ్డి పిలుపు**

**-అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జాగృతి శిబిరం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** భవిష్యత్ తరాల మనుగడ కోసం ఓజోన్ పొరను కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో యువత కీలకపాత్ర వహించాలని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే. పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి, ఓయూ పర్యావరణ విజ్ఞాన శాఖ సీనియర్ అసిస్టెంట్ ప్రొ.డా.సాయ్యాద అజిమోనిస్సా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్ ప్రిన్సిపాల్ ప్రొ.బి.రాజేంద్ర కుమార్, అమెరికా చికాగో నుండి విచ్చేసిన అమీర్ పీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్ లతో కలసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ్ ముదిరాజ్ గత 25 ఏళ్లుగా చేస్తున్న కార్యక్రమాలను ఒక సందేశం ద్వారా వివరించారు. సంస్థ కో-ఆర్డినేటర్ మహమ్మద్ ఆక్తేర్ షరీఫ్, టీ.నవీన్ చందర్ రాజు, డా.వి.రాఘవేందర్, వినాయక కుమార్, డా.ఎన్.గిరిధర్, సి.ఎల్.రమేష్ కుమార్, డా.కె.శ్రీనివాస్ రెడ్డి, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు.




# నాటి తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాలు మరువలేనివి..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**నాటి నిజాం రజాకార్ల దుర్మార్గపు చర్యలపై,నిరంకుశ పాలనను నిరసిస్తు ఆనాడు అలుపెరుగని పోరాటం చేసి తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రాణత్యాగాలు చేసిన నాటి తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాలు మరువలేమని 119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి అన్నారు. సెప్టెంబర్ 17తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లోని బిజెపి కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ నాయకులు పట్నం లక్ష్మణ్ గౌడ్ జాతీయ పతాకం ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతు నిజాం రజాకార్ల దోపిడి,నిరంకుశ పాలనను నిరసిస్తు నాడు అలుపెరుగని పోరాటాలు చేసి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ప్రజల విముక్తి కోసం ప్రాణత్యాగాలు చేసిన నారాయణ రావు,పవర్ రవి నారాయణ రెడ్డి,సురవరం ప్రతాపరెడ్డి,దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మల ప్రాణ త్యాగాలు భారతదేశ గడ్డంపై తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు మరువలేనివని అన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలు.

భారత ప్రధాని జన హృదయ నేత నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర నాయకులు కూకట్ పల్లి నియోజక వర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లో విశ్వ కర్మ జయంతి సందర్భంగా పరమ శివునికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు. ఆయన మాట్లాడుతు మోడీ హయాంలోనే భారత దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో మందుకు నడిపించి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలబెడతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజముత్తుల రాజు గౌడ్,డివిజన్ అధ్యక్షుడు రాజముత్తుల సంతోష్ గౌడ్,సాయి ,రమేష్,శేఖర్,సాయి,హర్జీత్ సింగ్,సందీప్ సింగ్,లక్ష్మణ్ చారి,రాజ్ కుమార్,చింటు,షబ్బీర్,ప్రమోద్,విశ్వ కర్మ సంఘం నాయకులు రమేష్,రామలింగ చారి,హరిబాబు,ఉమాపతి,నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంది

### - బాలానగర్ మండల విద్యాధికారి హరిచంద్



**బాలానగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని బాలానగర్ మండల విద్యాధికారి హరి చందర్ పెర్కొన్నారు. బాలానగర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల స్థాయిలో 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను బాలానగర్ మండల విద్యాధికారి హరిచంద్ వారిని ఘనంగా సత్కరించారు. ప్రత్యేకించి ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సన్మానించి వారికి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హరిచంద్ర మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, బాబు రావు, అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు, వివిధ సంఘ నాయకులు, ప్రైవేట్ స్కూల్స్ సంఘ నాయకులు,మిస్ కోర్డినేటర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు..

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయిన్ పల్లి 119డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రధాని మోడీ హయాంలోనే భారతదేశం అన్ని విధాన అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని,దేశంలో ప్రజలు ఆయన రక్షణ కవచంలో స్వేచ్ఛాయిత వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 119డివిజన్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,కృష్ణ మోహన్,సత్యమూర్తి,ఎస్ శంకర్,బోయ వెంకటేష్,జగదీష్,నర్సింగ్ రావు,కశ్యప్,యశ్వంత్,గుమిడెల్లి శ్రీనివాస్,హరిప్రసాద్,సుదర్శన్,ఆర్యవైశ్య సభ్యులు అథర్వ్ రెడ్డి,జన సేన నాయకులు లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండ

## శేరి సతీష్ రెడ్డి చొరవతో అనారోగ్యంతో ఉన్న మహిళకు ఆర్థిక సహాయం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ వాస్తవ్యులు నడింపల్లి కనకదుర్గ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక స్తోమత లేని కనకదుర్గ భర్త ఎన్.సత్యనారాయణ రాజు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ని ఆశ్రయించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రూ. 57,500 లను మంజూరు చేసింది. ఈ చెక్ ను శేరి సతీష్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో సత్యనారాయణ రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి సహాయానికి, ప్రభుత్వానికి సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,115 డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, రేష్మ, రాజు, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డులో ఎన్నికలు నిర్వహించాలని వినతి

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్....



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి,మౌలిక సదుపాయాలు,పరిపాలన సౌలభ్యం కోసం కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని,విలీనం ఆలస్యమైతే ఎన్నికలైనా నిర్వహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలకు హైదరాబాద్ నగరానికి వచ్చిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు కంటోన్మెంట్ ఎమ్మెల్యే బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడుతు కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మూలన పడిందని,ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ వలె ఉన్నాయని తెలిపారు.స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్రమంత్రికి వివరించారు.అదేవిధంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో నివసిస్తున్న పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలని,పేద ప్రజలు నివసిస్తున్న భూములను బదలాయింపు చేసి ఆ భూములను ఫ్రీ హోల్డ్ చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుకు చెల్లించాల్సిన వేయి కోట్ల ఆర్మీ చార్జీలను వెంటనే విడుదల చేయాలని కోరారు.కేంద్రం నుండి నిధులు అయినట్లయితే నిధుల లేమితో వార్డుల అభివృద్ధికి సతమతమవుతున్న కంటోన్మెంట్ బోర్డును ఆదుకున్నవారవుతారని కోరారు.ఎమ్మెల్యే వెంట నాయకులు చిర్ర సంతోష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### శంషాబాద్ లో 44 కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 44 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద ప్రజల ఆడబిడ్డలకు వరం లాంటివి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ?500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరపున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడుద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దవనాకర్ గౌడ్, శంషాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మారెడ్డి, నార్సింగ్ కి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటీ రాజు, శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, అజయ్, ఆయిల్ కుమార్,సంహయ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, రమేష్ యాదవ్, జగన్ గౌడ్, అశోక్, యాదయ్య, నరేష్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, మనోజ్, ఆనంద్, నీళ్ల శ్రీధర్ గౌడ్, కరుణాకర్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, ప్రభాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కృష్ణ, సారిక, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైవ్ స్టార్ వాటర్ హీటర్లు విడుదల చేసిన కెన్‌స్టార్



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ గృహోపకరణాల ప్రధాన సంస్థ కెన్‌స్టార్ తన కొత్త ఫైవ్–స్టార్ బిఈఈ రేటింగ్ పొందిన వాటర్ హీటర్ల శ్రేణిని 7 ఏళ్ల వారంటీతో ఆవిష్కరించినట్లు కెన్‌స్టార్ సీఈఓ సునిల్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'బాత్ బన్ జాయే' ప్రచారాన్ని ప్రారంభిస్తూ 'హీట్స్ ఫాస్ట్, మేక్స్ ఇట్ లాస్ట్' అనే బ్రాండ్ ప్రామిస్ వినియోగదారుల ప్రధాన అవసరాలైన వేగం, సామర్థ్యం, భద్రతలకు సమాధానం ఇస్తుందని తెలిపారు. ఈ వాటర్ హీటర్లు స్విర్ల్ హీట్ టెక్నాలజీ, జర్మన్ బ్లూ సఫైర్ కోటింగ్, హై–డెన్సిటీ పీయూఎఫ్ ఇన్సులేషన్ తో రూపొందించబడ్డాయన్నారు. ఇవి ఆధునిక భారతీయ గృహ అవసరాలకు సరిపోయే విధంగా రూపకల్పన చేయబడ్డాయని తెలిపారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగరవేసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీధర్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి శ్రీధర్ హాజరై బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తో కలిసి జాతీయ జెండా ఎగరవేసి ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజల సంక్షేమం కొరకు ప్రజలకు చేరువ కావడానికి ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి పేద ప్రజలకు రావలసిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు మొలవకుండా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. నీటి గుంటలపై దోమల నివారణ కొరకు పాగింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ యాదయ్య, ఆర్ఓ శివకుమార్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, సెక్షన్ అధికారులు, సూపర్వైజర్లు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ అధికారులు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



# క్యాప్స్ గోల్డ్ కంపెనీ ఎండి ఇండ్లలో ఐటీ సోదాలు....



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** నగరంలో ఐటీ అధికారుల 15బృందాలు బుధవారం పలువురు బడా వ్యాపారస్తుల ఇండ్లలో ఆకస్మికంగా ఐటీ సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ప్రముఖ బంగారు దుకాణాల యజమానుల నివాసాల్లో విస్తృత తనిఖీలు చేసారు. బంగారం కొనుగోల్లు,పన్నుల చెల్లింపులో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లిలోని క్యాప్స్ గోల్డ్ కంపెనీ ఎండి చంద శ్రీనివాస్ నివాసంలోను ఐటీ అధికారులు తనిఖీలు చేసారు. వాసవి గ్రూప్స్ తో పాటు క్యాప్స్ గోల్డ్ కంపెనీకి షేర్ హోల్డర్ గా ఉన్న శ్రీనివాస్ నివాసంలో అణువు అణువు తనిఖీ చేసారు. వ్యాపార లావాదేవీల్లో పన్నులు ఎగవేతతో పాటు పలు అంశాల విషయంలో ఆయన ఇంట్లోనే పత్రాలను పరిశీలించారు. బోయినపల్లిలోని లగ్జరీ గ్రీన్ విల్లాలో శ్రీనివాస్ 3విల్లాలలో తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ప్రతి ఒక్కరి ఇండ్లను,వారి ఇండ్ల ముందు ఉన్న ఖరీదైన కార్లలోను అధికారులు నిశితంగా తనిఖీలు చేయడం పట్ల రాష్ట్రంలో ఎంత అవినీతి జరుగుతుందో బహిర్గతం అయింది.

# రక్తదానం ఎంతో మందికి ప్రాణదానంతో సమానం

## - చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## - ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు



**మొయినాబాద్: సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** రక్తదానం ఎంతో మందికి ప్రాణదానంతో సమానమని చేవెళ్ల ఎంపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భారత ప్రదాని నరేంద్రమోడీ 75వ జన్మదినం సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్లో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి అత్తపురం శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 200 మంది వరకు బీజేపీ శ్రేణులు ఉత్సహాంగా ముందుకు వచ్చి రక్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశ ప్రదాని జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అందరూ సందర్భం వచ్చినప్పుడల్లా రక్తాన్ని దానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, కంజర్ల ప్రకాష్, జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, ప్రభాకర్రెడ్డి, ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్, బీజేపీ యువ నాయకులు డాక్టర్ వైభవడ్డి, శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రారెడ్డి, నర్సింహ్మారెడ్డి, సహదేవ్ గౌడ్, మాదవరెడ్డి, కుమ్మరి మహేందర్, మండలంలోని వివిద గ్రామాలకు చెందిన బీజేపీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ పోలోతో తెలంగాణ భారత్ లో విలీనం..

## బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్...

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ సంస్థానం విలీన దినోత్సవం పురస్కరించుకొని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు బుధవారం బోయినపల్లి ప్లే గ్రౌండ్ లో జాతీయ పతాకం ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాటి నిజాం వ్యతిరేక పాలనను ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఆయన అన్నారు. కేంద్రంలో ఆనాటి కాంగ్రెస్ పాలనలో హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలనపై ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య చేపట్టడంతోనే నిజాం నవాబు తెలంగాణను భారతదేశంలో విలీనం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుకుమార్ గౌడ్,సాయిబాబా యాదవ్,బండి శ్రీనివాస్,యాదగిరి,కరణ్ సింగ్,రాజు,సత్యనారాయణ, సురేష్,వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి కోసం యువకుడిలా ఆలోచిస్తున్న ప్రధాని

## - మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్....



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తయారు చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి ఎనలేదని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రధాని పుట్టినరోజు సందర్భంగా సికింద్రాబాద్ బోయినపల్లి మనోవికాస్ నగర్ లోని జాతీయ మేధో వికలాంగుల సాధికారత సంస్థలో సంస్థ డైరెక్టర్ రామ్ కుమార్ అద్వర్యంలో బుధవారం నిర్వహించిన వేడుకలకు ఎంపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు,దివ్యాంగులకు వీల్ చైర్ లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు మోడీ ప్రధానమంత్రిగా12వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నాడని ఆయన తన75సంవత్సరాల వయసులోను దేశాభివృద్ధి కోసం 25ఏళ్ల యువకుడిలా తన ఆలోచనలతో నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలని,వారికి ఇలాంటి దుర్భరమైన సమస్యలు ఎందుకు వస్తున్నాయో విస్తృతంగా రీసెర్చ్ లు పెరగాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలు చాలా బాధల్లో ఉంటారని,వారికి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉంటు వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా కృషి చేస్తాను అని తెలిపారు. మెంటల్లి డిజేబుల్డ్ కాకుండా చూసుకోవాలని ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిస్కరించవచ్చు అని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోడీ 365రోజులు దేశం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఆయన హయాంలోనే ప్రతీఒక్కరు జన్ ధన్ అకౌంట్ లు ఓపెన్ చేశారని,దీంతో ప్రజలు ఎంతో అభివృద్ధి చెందడమే కాకండా టెక్నాలజీని సైతం వినియోగించుకుంటున్నారని అన్నారు. అందుకు ఉదహరణే రోడ్లపై భిక్షాటన చేసేవారు సైతం ఫోన్ పే,గూగుల్ పే స్కానర్ లు వాడుతున్నారని గుర్తు చేసారు. ఆయన పరిపాలన హయాంలో భవిష్యత్ లో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద,కార్పొరేటర్ కొంతం దీపిక,పలువురు అధికారులు,బిజెపి నాయకులు,సంస్థ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే భారతదేశానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రత్యేక గుర్తింపు

## -రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

## - మైలార్దేవుపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## - ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

## - మధుబన్ కాలనీలో రక్తదాన శిబిరం, 80 మంది రక్తదానం చేసిన యువకులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** ప్రపంచంలోనే భారతదేశానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ చౌరస్తా బస్ స్టాప్ వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి,అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా అందరికీ తెలంగాణ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశనీ ప్రపంచం లోనే విశ్వ గురువుగా తీర్చి దిద్దడానికి తన జీవితం అహర్నిశలు కృషి చేస్తున దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి దేవుని చల్లని ఆశీస్సులు దీవెనలతో నిండు నూరేళ్ళు ఆయురోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. అదే విధంగా దేశ ప్రధాని 75వ జన్మదిన సందర్భంగా 75 కి తగ్గకుండా 80 మంది యువకులతో రక్త దానం చేయడం జరిగిందన్నారు. దేశం, ప్రజా సేవ లో ఎల్లపుడు ముందుండి మార్గదర్శకాలుగా నిలిచిన ప్రధాని మోడీ ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉండాలని చల్లని దీవెనలు ఇవ్వాలని మనసార కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికి జనార్ధన్, బుచ్చి రెడ్డి, మన్మోహన్ రెడ్డి, రావుల భాస్కర్, నవారు మురళీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి నిఖిల్ సంతు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్నా, నరసింహారెడ్డి కిరణ్ ఉత్తమ్ అడికే మహేందర్, రాజు కుమార్, రామ కృష్ణ, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ, తిరుపతమ్మ, ప్రభావతి, గోవర్ధన్ రెడ్డి, వల్లూరి శ్రీనివాస్, పాండు రంగా రెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, మజార్, ప్రభుదాస్, షకీల్,శంకర్,శివ, శ్రీనివాస్, ఏన్ను శంకర్ రెడ్డి, అమర్ రెడ్డి, పొప్పుట్ రమేష్ రెడ్డి రవి, మధుసూదన్, బాబు రావు, దినకర్ తదితరులు పాల్గొన్నారు.



# 108 సిబ్బంది సేవలు ఎంతో అభినందనీయం

**మొయినాబాద్: సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** 24 గంటలు ప్రజలకు ఏ ఆపద వచ్చిన వెంటనే అక్కడికి చేరుకొని ఆసుపత్రులకు తీసుకువెళ్లే 108 సిబ్బంది సేవలు అభినందనీయమని వారు భగవంతునితో సమానమని హిమాయత్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమీది శ్రీను పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో 108 సిబ్బందికి హిమాయత్ నగర్ చౌరస్తాని అంబేద్కర్, బాబు జగ్జీవన్రాం విగ్రహాల ముందు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యకుడు కట్టమీది శ్రీను 24 గంటలు ప్రజలకు ఏ ఆపద వచ్చిన చికిత్స అందిస్తూ ఆసుపత్రులకు తరలిస్తూ వారు చేస్తున్న సేవాలు అభినం నీయమన్నారు. 108 సిబ్బంది భగవంతునితో సమానమని తెలిపారు. ఉద్యోగం అనే కాకుండా సమాజికంగా వారు ఎంతో ఓపికతో సేవాలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. అలాంటి వారిని మనం గౌరవించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఫైలు శ్రీదర్, కట్టమీది ప్రకాష్, షాబాద్ దర్శన్, బుర్రకాయల మహేష్ ముదిరాజ్, కంజర్ల శివయ్య, కట్టమీది రాకేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# స్వచ్ఛ్ మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి
- నార్సింగి మున్సిపల్ కార్యాలయం వద్ద ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు
- జాతీయ జెండా ఎగరవేసిన మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** స్వచ్ఛ్ మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపల్ కార్యాలయం వద్ద ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి,అనంతరం స్వచ్ఛత హి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా చేరడానికి ప్రజా కార్యక్రమాలు తీసుకువచ్చింది అన్నారు. దీని వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది అన్నారు. మున్సిపాలిటీలలో స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మున్సిపాలిటీలోని ప్రజలందరూ వ్యాపారస్తులు చెత్తను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీలో నుండి వచ్చిన చెత్త బండ్లలీ మాత్రమే వేయాలన్నారు. బహిరంగంగా చెత్త వేయడం కాల్చడం నేరమన్నారు. బహిరంగంగా చెత్త వేసిన కాల్చిన జరిమానా విధించడం జరుగుతుందన్నారు స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో విశ్వకర్మ కులస్తుల పాత్ర ఎంతో గొప్పది

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి కాటేదాన్ శాంతినగర్‌లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం

విరాట్ విశ్వకర్మ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** సమాజ నిర్మాణంలో విశ్వకర్మ కులస్తుల పాత్ర ఎంతో గొప్పదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్, శాంతినగర్ లోని శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో బుధవారం జరిగిన విరాట్ విశ్వకర్మ మహోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విశ్వకర్మ మహోత్సవాలు సమాజంలో కళలు, చేతివృత్తుల ప్రాముఖ్యతను చాటి చెబుతాయని అన్నారు. సమాజ నిర్మాణంలో విశ్వకర్మ కులస్తుల పాత్ర ఎంతో గొప్పదని, వారి కృషి, నైపుణ్యం లేనిదే అభివృద్ధి అసాధ్యమని కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలోనే దేశంలో సుస్థిరమైన పాలన

- బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం
- ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**యాచారం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**: నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడంలో కీలక భూమిక పోషించారని బీజేపీ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 25 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం కల్పించారని అన్నారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో ఉన్నతమైన స్థానంలో ఉంచి ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా, దేశ హితమే ధ్యేయంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని ఆయన ఆయురారోగ్యాలతో ఉంటూ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారని అన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల యాదగిరి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, నాగిని యాదయ్య, ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాయికంటి విజయ్ కుమార్, పల్లపు నరేష్, నడుకుడి కృష్ణ , బూతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంతో ఆవుకు అంత్యక్రియలు చేసిన ట్రాఫిక్ పోలీసులు...



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ కూడలి వద్ద ఒక ఆవు మరణించింది. విధి నిర్వహణలో అక్కడే ఉన్న ఎస్ఐ వెస్లీ,కానిస్టేబుల్ టి సురేష్ రోడ్డుపై చనిపోయిన ఆవును గమనించారు. ప్రయాణికుల రాకపోకలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించారు. అనంతరం కంటోన్మెంట్ అధికారులకు సమాచారం అందించి,వారి సహకారంతో జెసిబితో ఆ ఆవు కలేబరాన్ని తిరుమలగిరి గాంధీ కమ్యూనిటీ హాల్ ఫుట్‌బాల్ గ్రౌండ్ డంప్ యార్డ్ వద్ద పూడ్చిపెట్టారు. ఈ మొత్తం ప్రక్రియను వారు తమ స్వంత ఖర్చులతో ఆవు కళేబరాన్ని తరలించి పూడ్చి పెట్టడం పట్ల వారి మానవత్వాన్ని పలువురు అభినందించారు. మానవతా దృక్పథంతో విధులు నిర్వర్తించిన ట్రాఫిక్ ఎస్ఐ,కానిస్టేబుల్ ను నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీస్ ఎసిపి శంకర్ రాజు ఆయన కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని విధులు నిర్వర్తించాలని కోరారు. తమ సిబ్బంది కర్తవ్య నిబద్ధత,మానవతా విలువలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని,హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రజాసేవలోని అంకితభావాన్ని తెలియజేస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.

# ఆటోల దొంగ రిమాండ్



**మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** దొంగతనాలకు పాల్పడితే జైలుకు వెళ్లడం ఖాయమని మేడ్చల్ ఎసిపి శంకర్ రెడ్డి అన్నారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గాగిల్లాపూర్ కు చెందిన కొరపాటి శ్రీరాములు (30) లేబర్ గా పనులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈజి మనికి అలవాటు పడ్డ శ్రీరాములు దొంగతనాలకు అలవాటు పడి హ్యాండిల్ లాక్ లేని వాహనాలను టార్గెట్ గా పెట్టుకొని చోరెలకు పాల్పడుతున్నాడు. గతంలో దుండిగల్ ఠాణాలో వాహనాల చోరీ కేసులు నమోదయ్యాయన్నారు. మేడ్చల్ జాతీయ రహదారిపై బస్ డిపో ఆవరణలో పోలీసులు శ్రీరాములును అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడని సీఐ సత్యనారాయణ తెలిపారు. బుధవారం అతనివద్దనుండి 3 ఆటోలను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థులు సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన కందుకూర్ పోలీస్ స్టేషన్ సిఐ సీతారాం



**మహేశ్వరం, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థుల కోసం కమ్యూనిటీ మీటింగ్ సైబర్ నేరాలపై కందుకూర్ పోలీస్ స్టేషన్ సిఐ సీతారాంఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూర్ పోలీస్ స్టేషన్ సిఐ సీతారాం హాజరై విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలు, బాల్య వివాహాలు, ర్యాగింగ్, ఫోటో మార్ఫింగ్, లోన్ ఆప్స్ వంటి సమస్యల గురించి,వాటి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విశదీకరించారు. అదేవిధంగా, డయల్ -100, షీ టీమ్స్ వంటి పోలీసు సేవల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ భార్గవి, ఇంచార్జ్ శ్రీమతి విజయలక్ష్మి గారు పాల్గొనగా, సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# ఉచిత ఉప్మా పంపిణీ మానవతకు ఒక మైలురాయి

**ఘట్ కేసర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రభుత్వ హాస్పిటల్ లో ఆలిండియా పాయమే ఇన్ సనియత్ వారి ఆధ్వర్యంలో రోగులకు మరియు గర్భిణీ స్త్రీలకు ఫ్రీ బ్రేక్ఫాస్ట్ 5వందల రోజు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాలస్వామి సబ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు, సీ ఐ, బాలస్వామి మాట్లాడుతూ ఆహారం పంచితే ఆనందం పెరుగుతుంది, పెద్దరికం డబ్బులు పంచడంలో కాదు అన్నం పంచడంలో ఉంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో అల్ ఇండియా పాయమే ఇన్ సానియత్ హైదరాబాద్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ కుతుబ్బోద్దిన్ నద్వీ ఆసీఫ్ సభ్యులు అజహర్ ,అబ్దుల్ అజీమ్, నోమాన్, రఫీ యుద్దీన్, జహీర్,జహీర్ ముక్తార్ అహ్మద్, ఫసి యుద్దీన్, షహబాజ్ ఖాన్,ఎస్ కే రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఘనంగా ప్రధాన మోడీ జన్మదిన వేడుకలు

**-మహేశ్వరంలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న**

**-బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్**

**-మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి)**భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండలం లో మహా రక్త దాన శిబిరన్ని బీజేపీ మండల అధ్యక్షులు యదేశ్, యువమోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అతి ఘనంగా రక్త దాన శిబిరన్ని అతి ఘనంగా నిర్వహించడం జరిగింది. 75 వ జయంతి ని పురస్కరించుకొని 75 మంది యువకులు రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జి అందేలా శ్రీరాములు,సేవా పక్వడా జిల్లా కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్,మహేశ్వరం మండల సేవా పక్వడా కన్వీనర్ మాధవ చారి, సహా కన్వీనర్ యాదయ్య గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గారు, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముత్యం,,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్య నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు అశోక్,శ్రీధర్ రెడ్డి, హన్మంతు నాయక్ , నాగరాజు,మాజీ సర్పంచ్ లు రఘుపతి, శంకర్, శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణ నాయక్, యువమోర్చ నాయకులు రఘు గౌడ్, ప్రకాష్ మాధవ్, ఉపేందర్ , చింటూ బూత్ అధ్యక్షులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం....

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్...**



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**నియోజకవర్గంలో 20కుటుంబాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,నిరుపేదలందరు వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో సిఎంఆర్ఎఫ్ పథకాన్ని వేగవంతంగా మంజూరు చేస్తు చేయూత అందిస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు లబ్ది పొందుతున్నారని,పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,పలువురు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**-వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు**

**-రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బిజెపి శ్రేణులు**

**-విమోచన దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన బిజెపి నాయకులు**

**-విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు**





**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రధాని మోడీ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని మోడీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన చేయించారు. స్వస్థ నారీ-సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించిన ఎంపీప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్ లో ఆరోగ్య మహిళా - శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్యంగా బలపడితేనే కుటుంబం సుస్థిరంగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ కుటుంబానికి బలం సమాజానికి శక్తి అవుతుందని పేర్కొన్నారు. మహిళలకు పౌష్టికాహారం వైద్య సదుపాయాలు అందించడంతోపాటు వారిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం అత్యవసరమని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ షఫీద్దీన్, జిల్లా ఉపవైద్యాధికారి నాగేంద్రబాబు, డిపిఓ అక్రమ్, శ్రీనివాస్, స్థానిక ఎమ్మార్వో కృష్ణయ్య పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కెజిఆర్ గార్డెన్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొన్నారు. తమ అభిమాన నాయకుడు ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి యువ నాయకులు 75 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ రక్త దాతలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.

బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని చేవెళ్ల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చిన రోజు.. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పం భారత మిలిటరీ ధైర్య సాహసాలు తెలంగాణ ప్రజల పోరాటాలు ఎందరో వీరుల పోరాటాలు కలిసి తెలంగాణ విమోచన సాధించిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం అని అన్నారు. స్వేచ్ఛ సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుని పవిత్రమైన రోజు అని అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

విశ్వకర్మ జయంతి సందర్భంగా బిజెపి నాయకులు చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కోస గట్టులో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, గౌండ్ల కృష్ణగౌడ్, డాక్టర్ వైభవ్ రెడ్డి, మొరనరసింహారెడ్డి, కుంచం శ్రీనివాస్, శర్వలింగం, మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, , జై శంకర్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, సామ రవీందర్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్, కృష్ణ, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, చేగూరి ప్రవీణ్, పాగా వెంకటేష్, పిసరి మహేందర్, ఉమా శంకర్, అశోక్, సంజీవరెడ్డి, ధనుష్ రెడ్డి, చంద్రశేఖర్, గణేష్ చాకలి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, మిట్టు, శివ గౌడ్, మహేందర్, జయసింహారెడ్డి, నవీన్, రాకేష్, కర్ణాకర్ హర్షిత్, నర్సింలు, ఋషికేష్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో 19వ తేదీన పివిఎన్ఆర్ పశు వైద్య కళాశాలలో 5వ స్నాతకోత్సవం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** పి.వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం యొక్క 5వ స్నాతకోత్సవం 2025 సెప్టెంబర్ 19వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 గంటలకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడనుంది. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ హాజరై,ఎన్సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి, స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించనున్నారు. జాతీయ డెయిరీ అభివృద్ధి బోర్డు ఆనంద్, గుజరాత్ చైర్మన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ డా. మీనేష్ షా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగాన్ని అందించనున్నారు. మరియు విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్ వెటర్నరీ విద్య, పశుసంవర్ధక పరిశోధన, విస్తరణ సేవల రంగాలలో విశ్వవిద్యాలయం సాధించిన ముఖ్యమైన విజయాలను గూర్చి మరియు స్నాతకోత్సవ కార్యక్రమం ముఖచిత్రాన్ని గూర్చి ప్రస%శ%ంగించడం జరిగినది. దానితో పాటు బోర్డు ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, పూర్వ ఉపకులపతులు మరియు పశువైద్య విభాగంలో నిష్ణాతులు పాల్గొననున్నారు అని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో 2023 జనవరి 1 నుండి 2024 డిసెంబర్ 31 వరకు పట్టభద్రులైన మొత్తం 524 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయబడతాయి. వీరిలో 16మంది పీహెచ్.డి. పట్టభద్రులు , 69 మంది మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్,పట్టభద్రులు, 345 మంది బాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండ్రీ, పట్టభద్రులు, 54 మంది బి. టెక్ (డైరీ టెక్నాలజీ) పట్టభద్రులు, 40 మంది బాచిలర్ ఆఫ్ ఫిషరీ సైన్స్ పట్టభద్రులు మరియు వివిధ విభాగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు 25 బంగారు పతకాల ప్రదానంతో పాటు అధ్యాపకుల కృషిని గుర్తించి రెండు విశ్వవిద్యాలయ మెరిటోరియస్ టీచర్ అవార్డులు అందజేయనున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పశు వైద్య కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ఉదయ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ కిషన్ కుమార్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ విజయ లక్ష్మి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సతీష్ కుమార్, మీడియా,ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ సి. హెచ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ రక్షణ అందరి బాధ్యత

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత**

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం**

**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**ఓజోన్ పొర రక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత అన్నారు. చేవెళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రసాయన శాస్త్ర విభాగము అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రఫియా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఓజోన్ పొర భూమిపై జీవాన్ని హానికరమైన అల్ట్రా వాయిలేట్ కిరణాల నుంచి రక్షించే వలయమని అందువలన ప్రతి వ్యక్తి బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులు ఓజోన్ను రక్షిణ్యతకు కారణాలు దాని సంరక్షణకు అవసరమైన చర్యలు అనే అంశాలపై సృజనాత్మకమైన పోస్టర్లు తయారు చేసి ప్రదర్శించారు. ఓజనుపుర ప్రాముఖ్యతను పర్యావరణ సమతుల్యం కాపాడడంలో దాని కీలకపాత్రను వివరించారు. విద్యార్థులు రోజువారి జీవితంలో పర్యావరణహితమైన అలవాటులను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పెరియార్ రామస్వామి జయంతి వేడుకలు

**- సనాతన ధర్మాన్ని వీడిన రోజు బహుజన రాజ్యాధికారం సాధ్యం**

**- భారత నాసిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య**



**చేవెళ్ల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో భారత నాస్తిక సమాజం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెరియార్ ఇ వి రామస్వామి 147వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే విగ్రహాల ముందు పెరియార్ ఇ వి రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భారత నాసిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య పాల్గొని మాట్లాడుతూ.. పెరియార్ రామస్వామి చేసిన సామాజిక పోరాటాల గురించి వివరించారు. ఆదిమ సమాజం నుండి ఆధునిక సమాజం వరకు మనిషి హేతుబద్ధంగా శాస్త్రీయంగా ఆలోచించడం వలన ప్రగతి సాధ్యపడిందని ఇలాంటి ప్రగతి పెరియార్ మహనీయుల పోరాట ఫలితం వలనే వచ్చింది అన్నారు. బ్రాహ్మణిజం తమ పబ్బం గడుపు కోవడానికి మూఢనమ్మకాలను సమాజంపై రుద్ది ఆర్థిక దోపిడి సామాజిక వివక్షతకు ప్రజలను గురి చేస్తున్నారని మండిపడ్డారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మనిషి ఆలోచన విధానం జీవన విధానం అనునిత్యం మారాలని ఆయన పిలుపునిచ్చారు. మత విశ్వాసాల నుండి ప్రజలు దూరమైనప్పుడే దేవుడు మతం కులం అనే మూఢ విశ్వాసాల నుంచి విముక్తి అవుతారని అప్పుడే దేశం పురోగతి సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. పేదలకు అధికారం, ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శమన్నారు. బహుజన సమాజం పెరియార్ రామస్వామి మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ప్రజలు సనాతన ధర్మాన్ని వీడిన రోజే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భారత నాస్తిక సమాజం కన్వీనర్ ఆర్కే నాగని, పిడిఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, కొజ్జంకి జైపాల్, ప్రకాష్ చంటి రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం



కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈ రోజు బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ చౌరస్తాలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన లిబి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చరిత్రలో జరిగిన ఒక సంఘటనను గురించి మనం తిరిగి ఆలోచించవలసిన అవసరం ఉంది. కానీ, ఈ చరిత్ర, పుస్తకాల్లో ఎక్కడా ప్రస్తావించబడలేదు. 15 ఆగస్టు 1947న బ్రిటిషు పాలకుల నుండి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన సమయంలో దేశ ప్రజలంతా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు, కానీ ఆ అదృష్టం అందరినీ వరించలేదు నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ యొక్క నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ లోని ప్రజలు మాత్రం, స్వాతంత్ర్యం పొందటానికి మరో 13 నెలల సమయం వేచి చూడవలసి వచ్చింది. దీని కోసం, నాటి భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వంటి రాజకీయ నాయకులు, జేఎన్ చౌదరి గారి వంటి వ్యూహాత్మక ప్రతిభ కలిగిన వ్యక్తుల అవసరం ఏర్పడింది. వారి ఆధ్వర్యంలో జరిగిన ఆపరేషన్ పోలో ద్వారా పోలీసులు చేసిన పోరాటం ఫలితంగా, హైదరాబాద్ కి నిజాం నుండి విముక్తి లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, విజయపురి కాలనీ ఫేస్ 1 అధ్యక్షులు వెంకట్ రెడ్డి, హరిహర పురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్, సేవ పక్ష కన్వీనర్ భూపాల్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీధర్ రావు ,పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, చందు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, డివిజన్ సెక్రటరీ మహేందర్ రెడ్డి,గౌరీ శంకర్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, పార్టీ డివిజన్ కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, మురళి, మహిళా నాయకురాలు దేవిక రాణి నాయకులు భూపాల్ రెడ్డి,శంకరన్న, శ్రీనివాసరావు, ఉమాశంకర్, శ్రీధర్,కిరణ్, కృష్ణ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా విశ్వకర్మ మహాయజ్ఞం

**- విశ్వకర్మను దర్శించుకున్న ఎంపీ మాజీ ఎమ్మెల్యే**

**చేవెళ్ల, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**: చేవెళ్లలోని శ్రీ బ్రహ్మగిరి క్షేత్రంలో బుధవారం శ్రీగాయత్రీ విశ్వకర్మ మహాయజ్ఞ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 8.15 గంటలకు ధ్వజారోహణము, ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు గణపతి పూజ పుణ్యాహవచనము, పంచగవ్య పాలశన, అంకురా రోహణము, నవగ్రహ దిక్పాలత పంచబ్రహ్మల పూజ కన్నుల పండువగా జరిగింది. అనంతరం శ్రీగాయత్రీ విశ్వకర్మ పూజ నిర్వహించారు. అనంతరం అగ్ని ప్రతిష్ఠ, గాయత్రీ విశ్వకర్మ హోమం జరిగింది. దంపతులు హోమాల వద్ద పూజలు చేశారు. హోమం ముగిశాక పూర్ణాహుతి, మహా నైవేద్యము, మంగళహారతి, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ప్రముఖులు విశ్వకర్మ భగవానుడి ప్రధాన్యతను వివరించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా భజన కార్య క్రమాలు నిర్వహించారు. విశ్వకర్మ యువజన కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం విశ్మకర్మ భగవానుని చేవెళ్ల మండల కేంద్రంలో ఊరేగించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

## విశ్వకర్మను దర్శించుకున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో పాటు బీజేపీ నాయకులు అనంతరెడ్డి, మాణిక్యరెడ్డి, శర్వలింగం, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి తదితరులు విశ్వకర్మ భగవానుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసచారి, మండల నాయకులు శంభులింగం, వి. శ్రీనివాసచారి, బాలాచారి, లింగాచారి, మాణిక్యచారి, మోనాచారి, ఆనందచారి, యాదగిరిచారి, వేణుగోపాల్, మాధవచారి, శేఖరాచారి, ఆవసుల రాజు, రాఘవేందరాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీర బ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

**ఘట్ కేసర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ఆలయం వద్ద పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ "పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బోధనలు సమాజంలో నైతికత, నిజాయితీ, సమానత్వం స్థాపించడమే లక్ష్యంగా ఉంటాయని. ఆయన ప్రవచనాలు ప్రజలకు ఆధ్యాత్మిక బలం ఇవ్వడమే కాకుండా, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆదేశాలను జీవితంలో ఆచరిస్తే సమాజం సత్సమాజంగా మారుతుందన్నారు. జయంతి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పన్నాల శ్రీనివాస్ రెడ్డి, జంగచారి మరియు ఆలయ కమిటీ సభ్యులు, ఆయా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు

**- నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్**

**- నార్సింగి మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేసిన చైర్మన్ వేణు గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** ప్రజాపాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ అన్నారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మార్కెట్ కార్యాలయంలో కమిటీ సభ్యులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే నేడు ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుస్వామి కాలనీలో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం



**జవహర్ నగర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** జవహర్ నగర్ లోని ముత్తుస్వామి కాలనీలో గల శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో భాగంగా భక్తులు పూజలు ఘనంగా జరిపించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారింగుల శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, విశ్వకర్మ మహోత్సవాలు సమాజంలో కళలు, చేతివృత్తుల ప్రాముఖ్యతను చాటి చెబుతాయని అన్నారు. సమాజ నిర్మాణంలో విశ్వకర్మ కులస్తుల పాత్ర ఎంతో గొప్పదని, వారి కృషి, నైపుణ్యం లేనిదే అభివృద్ధి అసాధ్యమని కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటాచారి, ఆకునూరి నగేష్ చారి, ఆకునూరి ఆంజనేయులు చారి, వడ్ల రవీందర్ చారి, బూడిద వెంకటేష్, దేవేందర్, కృష్ణ బాబా, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలు చేసే చరిత్ర మాది కాదు

**హత్య కేసులు బనాయించి జైలుకు పంపి పేదల గుడిసెలను ఖాళీ చేయించే కుట్ర పన్నారు**

**ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు ప్రాణాలతో ఉన్నంతవరకు గుడిసెలపై ఈగ కూడా వాలదు**

**సిపిఐ రాష్ట్ర నాయకుల ఉద్వేగ ప్రసంగం**




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ పోరాట 75 వార్షికోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వారోత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అధ్యక్షతన అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 పోరాట గడ్డపై భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గుడిసెలు వేసుకుని భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కన్నుమూసిన సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం గా గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు గన్ పార్కు వద్ద అధికారిక లాంచనాలతో ఘనంగా నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఎగరవేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు విశేషమైన ప్రాముఖ్యత ఉందన్నారు. ముస్లిం రాజు అయిన ఉస్మాన్ అలీ ఖాన్ ఏడవ రాజుగా తెలంగాణ హైదరాబాద్ సంస్థానానికి రాజుగా కొనసాగుతున్న క్రమంలో 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలోని కొన్ని జిల్లాలను కలిపి మొత్తం 16 జిల్లాలు నిజాం పరిపాలనలో ఉండేవన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కూలీలను చైతన్యం చేసి వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందని, ఆ విలీనం చేసిన రోజు సెప్టెంబర్ 17 అని ఆయన అన్నారు. ఈ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టులు అసువులు బాసరన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు దక్కేవరకు విశ్రమించమన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు ఇంటి అద్దె కట్టలేక సిపిఐ పార్టీ పిలుపునందుకొని భూ పోరాటంలో పాల్గొంటున్నారన్నారు. గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి జాగా ఇప్పించే బాధ్యత సిపిఐ పార్టీ తీసుకుంటుందని, గుడిసె వేసుకున్న ప్రతి ఒక్కరూ గుడిసెలో నివసించే బాధ్యత మీరు తీసుకోవాలన్నారు. మీ గుడిసెలను మీరు కాపాడుకుంటారా అంటూ సిపిఐ రాష్ట్ర నాయకులు ప్రశ్నించడంతో మహిళలందరూ కాపాడుకుంటాం కాపాడుకుంటాం అంటూ చేతులెత్తి సమాధానం అందించారు. ఇటీవల భూ పోరాటంలో కీలకంగా పాల్గొంటున్న సిపిఐ రాష్ట్ర నాయకులపై కుట్రలకు తెరలేపి హత్య కేసులో ఇరికించి జైలుకు పంపి ఆ తరువాత గుడిసెలు వేసుకున్న పేదలను ఇక్కడ నుండి వెళ్ళగొట్టే భారీ కుట్రకు పథకం పన్నారన్నారు . హత్యా రాజకీయాలు చేసే సంస్కృతి తమది కాదని, అవసరం అనుకుంటే పేద ప్రజల కోసం తమ ప్రాణాలు త్యాగం చేస్తామన్నారు. ఈ సందర్భంగా పోలీస్ వ్యవస్థకు అభినందనలు తెలియజేస్తే అవసరం ఎంతైనా ఉందన్నారు. పోలీసుల దర్యాప్తులో వాస్తవాలను వెలికి తీసి హత్య కేసులో సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారన్నారు. అయినా నేటికి కూడా మాపై కుట్రలు కొనసాగుతూనే ఉన్నాయి అన్నారు. బిడ్డ మేము ప్రాణాలతో ఉన్నంతవరకు మీ ఆటలు కొనసాగవని సిపిఐ నాయకులు హెచ్చరించారు. భూస్వామి దగ్గర 13 కోట్లు తీసుకున్నామని, ప్రతి గుడిసె వద్ద 40 వేల రూపాయలు వసూలు చేశామంటూ సిపిఐ రాష్ట్ర పార్టీకి తమపై నాలుగు పేజీల తప్పుడు ఆరోపణలతో కూడిన లేఖను అందించారని వారు మంది పడ్డారు. ఏ గుడిసె దగ్గరైనా మేము డబ్బులు వసూలు చేశామా అంటూ సిపిఐ నాయకులు మహిళలను అడుగగా లేదు లేదంటూ సమాధానం చెప్పారు. ఈ భారీ బహిరంగ సభకు మహిళలు భారీ సంఖ్యలో వచ్చి సిపిఐ నాయకులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సిపిఐ నాయకత్వంలోనే తమకు ఇళ్ల స్థలాలు వస్తాయని నినదించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్మెట్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, జిల్లా నాయకులు దాసరి ప్రసాద్, కేతరాజు నరసింహ,మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, వేణుగోపాల చారి,హయత్ నగర్ మండల కార్యదర్శి శ్రీదేవి, సైదులు, ఆమనగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండాయిపల్లి లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**దోమ సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి )** : మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల కొండాయిపల్లియందు ప్రజా పాలన దినోత్సవం వేడుకలను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిపూర్ణ ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కు ఎల్ఈడి టీవీ బహుకరించిన గ్రామ పెద్దలు ఆనంద్ గౌడ్ (ఏఎస్ఐ) మరియు విద్యార్థులకు టై,బెల్ట్,కార్డులు బహుకరించిన శ్రీకాంత్ రెడ్డి(వీఆర్వో) లను పాఠశాల హెచ్ఎం పరిపూర్ణ,ఎంఈఓ వెంకట్,కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్య నాయక్,బొంపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శివ ప్రసాద్,ఎంపిపిఎస్ దిర్సంపల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కేశవులు కలిసి సన్మానించారు. పాఠశాల తరపున దాతలు అయినటువంటి ఆనంద్ గౌడ్ మరియు శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంఈఓ వెంకట్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,హనుమంతు రమేష్, చెన్నయ్య ,మహేష్, శ్రీను,తిరుపతయ్య, రాములు,బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## కోటబాస్పల్లి లో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకా ఆవిష్కరణ**

**-పదేళ్ల క్రితమే తెలంగాణ విలీనం దినోత్సవాన్ని జరుపుకున్నాం**

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి**



**తాండూర్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం కోటబాస్ పల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే తెలంగాణ రాష్ట్రానికి విముక్తి లభించిందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న ముమ్మాటికి తెలంగాణ విలీన దినోత్సవ మేనని పేర్కొన్నారు. ఈ వేడుకలలో సురేందర్ రెడ్డి, గ్రామానికి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్టర్ల కంట్రోల్ మ్యాపింగ్ పూర్తి చేయాలి



**మోమిన్ పేట్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** 2002 మరియు 2025 వోటర్ లిస్ట్లను పోల్చి రెండింటిలోనూ ఉన్న ఎలెక్టర్ల వివరాలను నిర్ణయించిన ఫార్మాట్లో నింపి, %దీూా% సూఎ ర్వైజర్కు అందజేయాలని ఎన్నికల అధికారులు సూచించారు. 2025 వోటర్ లిస్ట్లో 40 సం వత్సరాలు పైబడినవారినే 2002 వోటర్ లిస్ట్తో పోల్చాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రక్రియను ఈ శుక్రవారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి విజయలక్ష్మి నాయబ్ తహశీల్దార్ సురేష్, ఆర్ఐ గోవర్ధన్ ఎంపీఓ యాదగిరి గ్రామపంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

## గ్రామ పాలన అధికారుల కేటాయింపు పూర్తి పారదర్శకం

**-క్లస్టర్ వారీగా 139మంది జీపీవో లు విధుల్లోకి హాజరు**

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** గ్రామ పరిపాలన అధికారుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా.. కౌన్సిలింగ్ ద్వారా జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు గ్రామ పాలన అధికారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా లో భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టిందని, వారికీ రాత పరీక్ష నిర్వహించి అర్హులైన వారికీ ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో... జిల్లా కు సంబందించిన 139 మందికి క్లస్టర్ వారీగా మండలాలకు కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కౌన్సిలింగ్ ద్వారా నియమించిన వారందరికి ఉత్తర్వులు జారీ చేస్తామని, నేటి నుండి విధుల్లోకి చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఎ ఓ ఫర్హీన్ కాతున్, తదితరులు ఉన్నారు.



## గడ్డి మందు పిచికారి చేయించిన యువనేత హరీష్ రావు,

**ధారూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామంలో పాత గ్రామంలో కరెంట్ సరఫరా ఆయె ట్రాన్స్ఫారం వద్దకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ట్రాన్స్ఫారం వద్దకు పోవడానికి చాలా ఇబ్బంది ఉన్నందున ఈరోజు గడ్డి మందును అలాగే హనుమాన్ గుడి వద్ద గ్రామ పెద్దవాళ్లు కూర్చుంటారు. అక్కడ దోమలు ఎక్కువగా అయినందుకు కూర్చోవడానికి చాలా ఇబ్బంది కరంగా ఉన్నందున అక్కడ దోమల మందు స్ప్రే చేయించారు. గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన తాజా మాజీ వార్డు మెంబర్ బిఆర్ఎస్ పార్టీ యువ నేత హరీష్ రావు గడ్డి మందు దోమల స్ప్రే చేయించడంతో గ్రామస్తులు హరీష్ రావు ను అభినందించారు.



## ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ....

# దేశాభివృద్ధికి పాటుపడాలి

**-రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ



మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని ఇందులో భాగంగా జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 11 వేల 681 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుచున్నదని అదేవిధంగా పేద కుటుంబాలకు 500 రూపాయలకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ను అందించి మహిళల వంటింటి కష్టాలను దూరం చేసిందని ఆయన అన్నారు. గృహ జ్యోతి పథకం కార్యక్రమం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఉచితంగా సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు. చేయూత పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 283 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 27 కోట్ల 36 లక్షల రూపాయల ఆసరా పెన్షన్లు చెల్లించబడుతోందని ఆయన అన్నారు. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానిదని ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అని సభాపతి తెలిపారు. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ – 2047 ఉంటుందని, ఇది కేవలం ప్రణాళిక కాదు ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు , ప్రజా ప్రతినిధులు , అధికారులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభాపతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సారధి కళాకారులు ఆలపించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు స్పీకర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోడీ 75వ జన్మదినోత్సవం

**- 30 అడుగుల నరేంద్ర మోడీ భారీ కటౌట్ ఏర్పాటు**

**- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకున్నా బిజేపి నాయకులు**

**పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ పరిగి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని శక్తి కేంద్రాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆదేవిధంగా మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని చిత్రాజీ హాస్పిటల్ లో ఏర్పాటు చేసి 75 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసినటువంటి బిజెపి కార్యకర్తలు అలాగే పుట్టినరోజు వేడుకల కార్యక్రమాలలో భాగంగా పరిగి పట్టణంలోని కోడంగల్ చౌరస్తా దగ్గర 30 అడుగుల నరేంద్ర మోడీ భారీ కటౌట్ ఏర్పాటు చేసి అందరికి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలియజేస్తూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి శక్తి కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా చిత్రాజీ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 75 మంది బిజెపి కార్యకర్తలు మోడీ అభిమానులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి, రాష్ట్ర నాయకులు శరత్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద రావు, సదానంద రెడ్డి, సీనియర్ నాయకులు గణపురం జానకిరామ్, సౌమ్య రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, పరిగి పట్టణ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి , పరిగి మండల అధ్యక్షురాలు నిరటి అనసూయ, జిల్లా నాయకులు వి రాము యాదవ్, సోమిరెడ్డి, జానకిరామ్, సేవాపక్ష జిల్లా కో కన్వీనర్ తుప్ప విజయ్ కుమార్, సేవా పక్షం కన్వీనర్లు కాసుల శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శులు ఎస్పీ శ్రీనివాస్, నగేష్, వీరేష్, రంగంపల్లి రమేష్, వివిధ జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు అదేవిధంగా శక్తి కేంద్రా ఇన్చార్జులు, వివిధ మోర్చా అధ్యక్ష కార్యదర్శులు, బిజెపి కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**బషీరాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో మండల కేంద్రంలో మంగళవారం రోజు ఘనంగా తెలంగాణ ప్రజా పాలనదినోత్సవం నిర్వహించారు, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా, బషీరాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ముందు సాహిద బేగం ఎంపీడీవో కార్యాలయం, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు మార్కెట్ కమిటీ భవనంముందు చైర్మన్ మాధవరెడ్డి, సమైక్య భవనం నందు వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, వివిధ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల స్వామి, ఉప తాసిల్దార్ రుక్సనా బేగం,ఎంపీఓ విజయ్ కుమార్, ఏపీవో పద్మారావు,ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, సూపర్డెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేరా?న్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం,సెక్రెటరీ జయకర్, సర్వేర్ ప్రభాకర్, ఏం సి డైరెక్టర్ నరేష్,ఎమ్మార్వో సిబ్బంది , ఎంపీడీవో సిబ్బంది, పోలీస్ సిబ్బంది, శ్రావణ్ కుమార్,బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం.

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,**



**ధారూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో 69"స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో,ధా రుర్,పెద్దముల్,కోట్ పల్లి మండలాల అండర్ 14 ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ....... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని,ఆటలతో ఆరోగ్యం మనసుతో ఉల్లాసం, పెంపొంది చదువులో ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యంగా ఉండడానికి ఆటలు ఉపయోగపడతాయని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు,మండల నాయకులు వేణుగోపాల్ రెడ్డి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి,ఉపసర్పంచ్ చిట్టి శ్రీనివాస్,బీసీ సెల్ మండల అధ్యక్షులు గొల్ల యాదయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటయ్య,మాజీ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, దస్తయ్య గౌడ్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ షాబుద్దీన్ పార్టీ నాయకులు దేవదాస్ రావు,ఆరిఫ్,మల్లేశం, యువజన సంఘాల అధ్యక్షులు గ్రామం పెద్దలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.